7TV ఫోకస్ న్యూస్

విలేకరులు కావలెను

7TV ఫోకస్ న్యూస్

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న 7tv ఫోకస్ న్యూస్ పత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 94906 17567

ఎడిటర్ : మరే చిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 16 సోమవారం , ఆగస్టు 03, 2026 , పేజీలు - 5 వెల : 2 /-

4 ఏపీ, ఆస్ట్రేలియా మధ్య ఒప్పందాలు

ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఫలితంగా కుదిరిన ఎంవోయూలు

లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో సంతకాలు



అమరావతి :

ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు సాకారమయ్యాయి.

1. ఐఐటీ తిరుపతిలో సోలార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

మొదటి ఒప్పందం ప్రకారం, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు), ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని

మిగతా 2లో.

వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం


.. యువతకు ప్రధాని మోదీ పిలుపు

వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు

దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ


గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని



ఢిల్లీ :

దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు.

మిగతా 2లో.



యుద్ధానికి బ్రేక్..

ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్

ఇరాన్‌పై జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ప్రకటించిన ట్రంప్

ఇరాన్, పశ్చిమాసియా దేశాల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయమన్న అధ్యక్షుడు

హర్ముజ్ జలసంధిని తెరవాలనేది ఒప్పందంలో కీలక షరతు

ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని వెల్లడి

అమెరికా దూకుడుగా వ్యవహరిస్తే తిప్పికొడతామని ఇరాన్ హెచ్చరిక

ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి

మిగతా 2లో.

రాష్ట్రాలకు ఫండింగ్

ఏపీకి 4,597, తెలంగాణకు 2,370 కోట్లు

ముందే పన్నుల వాటా నిధులు.. కేంద్రం సర్‌ప్రైజ్

అడగకుండానే లక్ష కోట్లకు పైగా విడుదల

ఉత్తరాదికి పెద్దమొత్తంలో దక్కిన నిధులవాటా

అత్యధికంగా యూపీకి 19,208, బీహారు 10,845 కోట్లు



ఢిల్లీ :

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది. అభివృద్ధి పనుల వేగాన్ని పెంచడమేలక్ష్యంగా భారీ ఆర్థిక సాయాన్ని అందించింది. మామూలుగా ప్రతినెల ఇచ్చే పన్నుల వాటాతోసంబంధం లేకుండా, ఒకేసారి ఏకంగా 71,09,019 కోట్లను అడ్వాన్స్ వాయిదా రూపంలో రాష్ట్రాల ఖజానాలోకి జమ చేసింది. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్ర పన్నుల వాటా నిధులురాష్ట్రాలకు అందుతాయి. అయితే, ఈసారి ఆగస్టు 10న ఇచ్చే రెగ్యులర్ నిధులకు అదనంగా, పదిరోజుల ముందే ఈ భారీ అడ్వాన్సును కేంద్రం రిలీజ్ చేసింది. రాష్ట్రాల్లో

మిగతా 2లో.

వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్..

ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షిని అరెస్ట్ చేసిన పోలీసులు

టీడీపీ కార్యకర్త ఇంటిపై దాడి చేశారన్న ఆరోపణలు

ఎమ్మెల్యేతో పాటు మరో 14 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట నిందితుల హాజరు

అక్రమ అరెస్ట్ అంటూ వైసీపీ ఆరోపణ.. ఖండించిన ప్రభుత్వం



2లో.



2లో.

దేశంలో రుతుపవనాల వింత పోకడ..

ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!

దేశంలో అసమానంగా విస్తరించిన రుతుపవనాలు

జాతీయ స్థాయిలో 11 శాతం వర్షపాత లోటు నమోదు

పశ్చిమ భారత్‌లో దట్టమైన మేఘాలు.. ఉత్తరాదిన నిర్మలమైన ఆకాశం

ఉపగ్రహ చిత్రాల ద్వారా రుతుపవనాల వ్యత్యాసాన్ని చూపిన ఐఎండీ

ఆగస్టు 3 నుంచి ఉత్తర భారతంలో వర్షాలు మెరుగుపడే అవకాశం

తక్కువ ధరకే బియ్యం..

సామాన్యులకు ఊరటనిస్తూ ప్రభుత్వ బియ్యం అమ్మకాలు

విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

రైతు బజార్లు, మిల్లుల్లో కేజీ రూ. 50, రూ. 52కే బియ్యం

త్వరలో కందిపప్పు, పామాయిల్ కూడా తక్కువ ధరకే

2లో.





2లో.

లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

ప్రభుత్వం తరఫున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ

ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క

వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

మొదటిపేజీ తరువాయి

నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు.

దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోదీ వివరించారు.యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు.

ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

యుద్ధానికి బ్రేక్..

మొదటిపేజీ తరువాయి

సంబంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచుకున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం.. హర్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు.గత ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ఈ ఒప్పందం పూర్తి చేసే ప్రయత్నంలో అమెరికాతో చేతులు కలిపేందుకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మరోవైపు, అమెరికా ఎలాంటి సాహసోపేత చర్యలకు పాల్పడవద్దని టెహ్రాన్ ఈ వారాంతంలో తీవ్రంగా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై కొత్త దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను నిజం చేస్తే, నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. శనివారం టర్కీ, పాకిస్థాన్, సౌదీ అరేబియా ఉన్నతాధికారులతో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా 'అస్థిరపరిచే చర్యల' వల్ల కలిగే పరిణామాల గురించి ఆయన చర్చించారు. ఏదైనా దురాక్రమణకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, తమ దేశంలోని పలు కీలక కేంద్రాలపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను ధ్వంసం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది.

లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

హైదరాబాద్



సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాష్ట్రాలకు ఫండింగ్

మొదటిపేజీ తరువాయి

మౌలిక సదుపాయాల కల్పన,రోడ్లు, ప్రాజెక్టులు వంటి 'క్యాపిటల్ ఎక్స్ పెండిచర్' పనులను వేగవంతం చేయడానికే ఈ ముందస్తుపంపిణీ చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. చేతిలో సరిపడా నిధులు ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి పనుల్లో మరింత అగ్రెసివ్గా ముందుకెళ్తాయని కేంద్రం భావిస్తోంది.

యూపీకి అత్యధిక నిధులు!

కేంద్రం విడుదల చేసిన మొత్తంలో జనాభా, ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం అత్యధిక లబ్ధి పొందిన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. యూపీకి అత్యధికంగా 3 19,208 కోట్లు దక్కాయి. ఆ తర్వాత స్థానాల్లో బిహార్కు 10,845 కోట్లు, మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి 78,010 కోట్లు కేటాయించారు. అలాగే పశ్చిమ బెంగాల్ కు 37,866 కోట్లు, మహారాష్ట్రకు 37,022 కోట్లు లభించాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు..

దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర నిధుల కేటాయింపు భారీగానే జరిగింది. ఆంధ్రప్రదేశ్కు 4,597 కోట్లు దక్కగా, తెలంగాణ రాష్ట్రానికి 2,370 కోట్లు కేటాయించారు. కర్ణాటకకు 4,504 కోట్లు, తమిళనాడుకు 4,466 కోట్లు అందాయి. రాజస్థాన్ ఖాతాలో 76,460 కోట్లు, ఒడిశాకు 4,819 కోట్లు జమయ్యాయి. చిన్న రాష్ట్రాల విషయానికొస్తే సిక్కింకు 7365 కోట్లు, గోవాకు 398 కోట్లు, నాగాలాండ్కు 3524 కోట్లు కేటాయించారు.

ఏమిటీ ట్యాక్స్ డెవల్యూషన్ ?

దేశంలో కేంద్ర ప్రభుత్వం సేకరించే వివిధ రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక నిర్దిష్ట శాతాన్ని రాష్ట్రాలకు పంచాల్సి ఉంటుంది. దీనినే ఆర్థిక భాషలో 'ట్యాక్స్ డెవల్యూషన్' అంటారు.

ఫైనాన్స్ కమీషన్ నిర్దేశించిన ఫార్ములా ఆధారంగా ఏ రాష్ట్రానికి ఎంత ఇవ్వాలో లెక్కిస్తారు. రాష్ట్రాలు తమ సొంత బడ్జెట్ నిర్వహణకు, ప్రజారోగ్య, సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేయడానికి ఈ నిధులే ప్రాణాధారం. కాగా, ఆగస్టు 10న యథావిధిగా ఇచ్చే క్రమబద్ధమైన నెలవారీ పన్నుల వాటాను కేంద్రం వేరేగా విడుదల చేయనుంది. ఒకే నెలలో రెండుసార్లు నిధులు అందుతుండటంతో రాష్ట్రాల ఆర్థిక ఇబ్బందులు చాలావరకు తొలగిపోనున్నాయి.

తక్కువ ధరకే బియ్యం..

విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ



రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పిస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించేందుకు, తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, 500 రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్ల ద్వారా సబ్సిడీ బియ్యం విక్రయాలను ఆదివారం ప్రారంభించింది. విజయవాడలోని ఏపీఐఐసీ రైతు బజార్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, ప్రజలకు స్వయంగా బియ్యాన్ని అందజేశారు.ఈ పథకం కింద బీపీటీ సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ. 52కు, బీపీటీ రా రైస్‌ను కిలో రూ. 50కే విక్రయిస్తున్నారు. ఆధార్ కార్డు చూపించి ఒక వ్యక్తి 10 కిలోల వరకు బియ్యం కొనుగోలు చేయవచ్చు. బహిరంగ మార్కెట్‌లో రూ. 60 నుంచి రూ. 65 వరకు పలుకుతున్న ఈ రకం బియ్యాన్ని ప్రభుత్వం తక్కువ ధరకే అందుబాటులోకి తేవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "ప్రజలకు కష్టం రాకముందే వారిని ఆదుకునే ప్రభుత్వం మాది. మార్కెట్‌లో బియ్యం ధరలను సమీక్షించి, సామాన్యుడిపై భారం పడకుండా తక్కువ ధరకే బియ్యం అందించాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తికి రైస్ మిల్లర్లు సానుకూలంగా స్పందించి సహకరించడం అభినందనీయం" అని తెలిపారు. భవిష్యత్తులో కందిపప్పు, పామాయిల్‌ను కూడా తక్కువ ధరలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ నూపుర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, జనసేన నేత అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు

యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ కలిసి ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం. ఈ సెంటర్‌లో అధునాతన సోలార్ పీవీ తయారీ, ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై పరిశోధనలు జరుగుతాయి. సోలార్ సెల్ ఫిజిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్, వాఫరింగ్ టెక్నాలజీస్ వంటి అంశాలపై కరిక్యులమ్, శిక్షణా కార్యక్రమాలను ఖచీూబౌ రూపొందించి సహకారం అందిస్తుంది.

2. సమ్మిళిత విద్య బలోపేతం కోసం

రెండో ఒప్పందం సమ్మిళిత విద్యపై దృష్టి సారించింది. యూఎన్ఎస్‌డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం దీని ముఖ్య ఉద్దేశం. స్పెషల్ ఎడ్యుకేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, రాష్ట్ర విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా వనరులను రూపొందిస్తారు.

3. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై పైలట్ ప్రాజెక్ట్

మూడో ఒప్పందంలో భాగంగా ఏపీ ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి రాష్ట్రంలోని ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణే దీని లక్ష్యం. ప్రత్యేకంగా రూపొందించిన వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సలహాలు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్టును ఉచితంగా అమలు చేయనున్నారు.

4. నైపుణ్యాభివృద్ధికి డీఎల్ఎస్‌తో భాగస్వామ్యం

నాలుగో ఒప్పందం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్) మధ్య కుదిరింది. వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ఇరు సంస్థలు కలిసి పనిచేస్తాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించి, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం దీని ప్రధాన లక్ష్యం.

ఈ ఒప్పందాలకు ముందు ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. ఏపీలో ఉన్న అవకాశాలను సీఎం వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా.సత్యనారాయణ్, చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్..

ఆలూరు

కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. టీడీపీ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై అధికార వైసీపీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే బి. విరూపాక్షిని, ఆయన కుమారుడు చంద్రశేఖర్‌ను పోలీసులు శనివారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరో 13 మందిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారందరినీ ఆదివారం ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట హాజరుపరిచారు.

అసలేం జరిగింది?

చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో శనివారం రాత్రి టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాడులు, దౌర్జన్యాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. టీడీపీ కార్యకర్త శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే విరూపాక్షితో సహా మొత్తం 15 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల కథనం ప్రకారం..

వైసీపీ నేత గిరి, టీడీపీ నేతలైన గురునాథ్, శివ, నాగరాజు మధ్య మొదలైన వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. గిరి ఫోన్ చేయడంతో ఎమ్మెల్యే విరూపాక్షి సుమారు 10 కార్ల కాన్వాయ్‌తో గ్రామానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలోనే ఆయన అనుచరులు టీడీపీ నేత నాగరాజు ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన మహిళ సుచిత్రపై కూడా చేయి చేసుకున్నారని, మరో నేత కొండా పురుషోత్తం కారును ధ్వంసం చేశారని పోలీసులు తెలిపారు. దళిత వ్యక్తి ఇంటిపై దాడి చేసి, ఆయన భార్యపై చేయి చేసుకున్న ఘటన కావడంతోనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు వివరించారు.

అక్రమ అరెస్ట్ అంటున్న వైసీపీ

అయితే, ఈ అరెస్టును వైసీపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇది కక్షపూరితమైన, అక్రమ అరెస్ట్ అని ఆరోపించారు. తమ పార్టీ నేత గిరి ఇంటిపై టీడీపీ నాయకులే మొదట దాడికి ప్రయత్నించగా, ఎమ్మెల్యే విరూపాక్షి అక్కడికి విచారణకు వెళ్లారని తెలిపారు. ఆ సమయంలో టీడీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ఎమ్మెల్యే సోదరుడు శ్రీరామకు గాయాలయ్యాయని చెప్పారు. తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు, అర్ధరాత్రి ఎమ్మెల్యేను, ఆయన కుమారుడిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఇంటిలోని సీసీటీవీ హార్డ్ డిస్క్‌లను కూడా పోలీసులు తీసుకెళ్లారని వారు పేర్కొన్నారు.

ఫ్యాక్ట్ చెక్ తో బదులిచ్చిన ఏపీ ప్రభుత్వం

ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అక్రమ అరెస్టు అంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యం అని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేసింది. "ఎస్సీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి ఇంటిపై దాడి చేసి అతని భార్య పై దౌర్జన్యం చేసి ఆమె వస్త్రాలు చించిన కేసులో ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. వాస్తవం ఏమిటంటే.. ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో ఒక పార్టీ నాయకుడు గిరి (యాదవ్), మరొక పార్టీ నాయకులైన గురునాథ్ (యాదవ్), శివ, నాగరాజు (ఎస్సీ మాదిగ) లను అసభ్య పదజాలంతో మాట్లాడారు. ఎందుకు అలా మాట్లాడావని నాగరాజు ప్రశ్నించినందుకు గిరి ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేయగా, ఆయన తన అనుచరులతో కలిసి సుమారు 10 కార్లలో అక్కడకు చేరుకున్నారు. వారు నాగరాజు ఇంటిలోకి దౌర్జన్యంగా చొరబడి, ఎమ్మెల్యే సమక్షంలోనే ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన నాగరాజు భార్య సుచిత్రపై చేయిచేసుకుని ఆమె నైటీని చింపేశారు. అలాగే వారిని వారించబోయిన రాజశేఖర్, నాగరాజు అన్నపై కూడా విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ విషయం తెలుసుకుని పరామర్శించడానికి వచ్చిన స్థానిక నాయకుడు కొండా పురుషోత్తం కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. జరిగింది ఇది కాగా అక్రమంగా పోలీసులు అరెస్టు చేసినట్లు ప్రచారం చేయడం సబబు కాదు" అని ఏపీ ఫ్యాక్ట్ చెక్ వివరించింది.కాగా, ఈ అరెస్టులతో ఆలూరు నియోజకవర్గంలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

దేశంలో రుతుపవనాలవింత పోకడ..

ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!

హైదరాబాద్

దేశంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినప్పటికీ, వాటి గమనం అసమానంగా, బలహీనంగా కొనసాగుతోంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు అనేక ప్రాంతాలు వర్షాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వేడిమితో ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు 11 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ పరిస్థితిని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇస్రో సంయుక్తంగా పంపిన ఇన్సాట్-3డీఎస్ ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా కళ్లకు కడుతున్నాయి.వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దేశంలో 446.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి బదులుగా కేవలం 395.5 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఉపగ్రహ చిత్రాల్లో పశ్చిమ, మధ్య భారతదేశంపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉండగా, గంగా-సింధు మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో ఆకాశం నిర్మలంగా కనిపిస్తోంది.ప్రస్తుతం గుజరాత్, దాని పరిసర ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న వాతావరణ వ్యవస్థ కారణంగా అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వాయువ్య భారతదేశంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నాయి. అయితే, రుతుపవన ద్రోణి ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగుపడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఆదివారం (ఆగస్టు 2) నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యూపీల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 3 నుంచి 5 మధ్య వర్షాలు పుంజుకుని, 40 నుంచి 70 శాతం ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు (40-100 మి.మీ.) కురవొచ్చని తెలిపింది. మరోవైపు, దక్షిణ, మధ్య రాజస్థాన్‌లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద, కొన్ని పశ్చిమ ప్రాంతాలు వరదలతో సతమతమవుతుండగా, ఉత్తరాది ప్రాంతాలు విస్తారమైన వర్షాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి.

ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?: జగన్




రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.

బడిలో అంగన్‌వాడీ.. 14 ఏళ్లుగా నెరవేరని ప్రభుత్వ హామీ

- 2012లో భవనం మంజూరు.. ఇప్పటికీ పూర్తి కాని నిర్మాణం
- దాత స్థలం ఇచ్చినా ఫలితం శూన్యం.. చిన్నారులు బడిలోనే అంగన్‌వాడీ
- నిధులు విడుదలైనా నిర్మాణం ఎందుకు నిలిచింది?.. అధికారులపై ప్రశ్నల వర్షం
- చిన్నారుల హక్కులకు తూట్లు.. సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్









ఖమ్మం -- భద్రాద్రి జిల్లా ప్రతినిధి, 7టీవీ ఫోకస్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట మండలం, తిరుమలకుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని తో గూడెం గ్రామంలో అంగన్‌వాడీ భవనం కోసం 14 సంవత్సరాలుగా ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. 2012లో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రానికి ప్రత్యేక భవనాన్ని మంజూరు చేయడంతో పాటు నిర్మాణానికి అవసరమైన నిధులు కూడా విడుదలైనట్లు గ్రామస్థుల, సంబంధిత అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా గ్రామానికి చెందిన ఓ దాత భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగా దానం చేశారు. అప్పటి సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య హయాంలో స్థలాన్ని స్వీకరించి నిర్మాణానికి సన్నాహాలు చేసినప్పటికీ, ఆ భవనం మాత్రం ఇప్పటికీ కలగానే మిగిలిపోయింది.ప్రస్తుతం ఆ గ్రామంలోని అంగన్‌వాడీ చిన్నారులను స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే పాఠశాల విద్యార్థులతో కలిసి కూర్చోబెట్టి నిర్వహిస్తున్నారు. 7టీవీ ఫోకస్ బృందం గ్రామాన్ని సందర్శించి పరిశీలించగా, ఒకే తరగతి గదిలో పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులు కలిసి ఉండడం కనిపించింది. ఆ రోజు అంగన్‌వాడీ టీచర్ అనారోగ్యంతో సెలవులో ఉండగా, ఒకే ఉపాధ్యాయుడు అందరినీ పర్యవేక్షిస్తున్న పరిస్థితి కనిపించింది. ప్రాథమిక విద్యార్థులు, మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు ఉన్న అంగన్‌వాడీ చిన్నారులు ఒకే గదిలో ఉండడం వల్ల వారికి అవసరమైన ప్రత్యేక బోధన, పోషణ, శ్రద్ధ అందే పరిస్థితి లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామస్థుల కథనం ప్రకారం, ఒక సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ “ప్రస్తుతానికి ప్రత్యేక అంగన్‌వాడీ భవనం అవసరం లేదు. పాఠశాలలోనే కొనసాగించండి” అని వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. అయితే ఈ వ్యాఖ్యపై అధికారిక ధృవీకరణ లేదు. దీనిపై ఎమ్మెల్యే స్పందన తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అసలు నియమాలు ఏమంటున్నాయి?

సమగ్ర శిశు అభివృద్ధి సేవలు (ఐసీడీఎస్) మార్గదర్శకాల ప్రకారం ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ప్రత్యేక భవనం, చిన్నారులకు అనుకూలమైన తరగతి గది, వంటగది, తాగునీరు, మరుగుదొడ్డి వంటి కనీస మౌలిక సదుపాయాలు ఉండాలి. అలాగే జాతీయ విద్యా విధానం--2020 ప్రకారం 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు ప్రత్యేక ప్రాథమిక బాల్య విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొనబడింది. అలాంటి పరిస్థితుల్లో అంగన్‌వాడీని పాఠశాలలోనే నిర్వహించడం దీర్ఘకాలిక పరిష్కారం కాదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

జవాబు చెప్పాల్సింది ఎవరు?

భవనం మంజూరైంది... నిధులు వచ్చాయని చెబుతున్నారు... స్థలం కూడా దానం చేశారు... అయినప్పటికీ 14 సంవత్సరాలుగా నిర్మాణం పూర్తికాకపోవడం పలు ప్రశ్నలకు దారితీస్తోంది.

విడుదలైన నిధులు ఎక్కడ నిలిచిపోయాయి?

నిర్మాణం ఎందుకు ప్రారంభం కాలేదు.లేదా ఎందుకు నిలిచిపోయింది?

సంబంధిత శాఖలు పర్యవేక్షణ ఎందుకు చేయలేదు?

గత ప్రభుత్వాల నిర్లక్ష్యమా? లేక ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణి కొనసాగిస్తోందా?

ఈ అంశంపై బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు?

అనే ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి.

విచారణకు సమయం ఆసన్నమైంది.

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి, 2012లో మంజూరైన భవనానికి సంబంధించిన పరిపాలనా అనుమతులు, నిధుల విడుదల, ఖర్చు వివరాలు, నిర్మాణం నిలిచిపోవడానికి గల కారణాలను ప్రజల ముందుంచాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.చిన్నారుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన భవనం 14 సంవత్సరాలుగా కాగితాలకే పరిమితమవడం బాధాకరం. చిన్నారుల భవిష్యత్తు రాజకీయాలు, అధికార నిర్లక్ష్యం మధ్య బలికాకుండా వెంటనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రత్యేక భవనంలో ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

కళా వైభవానికి ప్రతీక బళ్లారి రాఘవ.

- తెలుగు నాటక రంగంలో ఆయన సేవలు చిరస్మరణీయం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





ఎన్టీఆర్ జిల్లా--విజయవాడ తేదీ: ఆగస్టు 02, 2026

తెలుగు నాటక రంగానికి విశిష్ట సేవలందించిన మహానటుడు బళ్లారి రాఘవ కళా వైభవానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగ అభివృద్ధికి బళ్లారి రాఘవ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నటనకు నూతన ఒరవడిని తీసుకువచ్చిన మహానటుడిగా, కళను సామాజిక చైతన్యానికి సాధనంగా మలిచిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన నటించిన అనేక నాటకాలు ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా ఉండేవని.. వినోదంతో పాటు సమాజానికి మంచి సందేశాలను అందించడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు.కళను సమాజ మార్పునకు ఒక శక్తివంతమైన సాధనంగా భావించిన బళ్లారి రాఘవ.. తన జీవితాంతం నాటక కళాభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేశారన్నారు. బళ్లారి రాఘవ ఆశయాలు, కళా వారసత్వం నేటి కళాకారులకు, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

పీజీఆర్ఎస్‌పై స్పందనకు ప్రత్యేక క్యూఆర్ కోడ్

- ఈ నెల 3న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: ఆగస్టు 02, 2026

ఈ నెల 3వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని.. అదే విధంగా అర్జీదారులు తమ స్పందన తెలియజేసేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అ భిప్రాయాలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వీవవనశీయిఎ.ఖజూ.స్రశీజ.అఅ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు.

తెలుగు వారి సత్తా చాటిన నాయకుడు ఎన్టీఆర్

- పారసాం గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలు ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోజీ బంగార్రాజు, పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి గార్లు




నెల్లిమర్ల, ఆగస్టు 2

తెలుగువారి సత్తా దశ దిశలా చాటి చెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నెల్లిమర్ల నియోజకవర్గం పారసాం గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. ఒక చిన్న గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలు పెట్టుకోవడం చాలా ఆదర్శనీయమన్నారు. మహనీయుల విగ్రహాలు గ్రామాలలో ఉన్నప్పుడు, ఆ విగ్రహాలను చూసినప్పుడు మనిషిలో చైతన్యంతో పాటు ఆశయ సాధన గుర్తుకు వస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం చేపట్టి, ఢిల్లీ పెద్దలకు తెలుగువారి సత్తా చాటిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పేదవాడు రెండు పూటలా కడుపు నింపుకోవాలనే ఆశయంతో కిలో రెండు రూపాయలకే బియ్యం అందజేసిన ఘనత ఎన్టీఆర్ కి మాత్రమే దక్కుతుందన్నారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సారథ్యంలో శ్రీకాకుళం నుంచి కళా వెంకట్రావు, విజయనగరం నుంచి అశోక్ గజపతి రాజు, విశాఖ నుంచి అయ్యన్నపాత్రుడు గార్లను మంత్రిగా చేసిన మహానీయుడు ఎన్టీఆర్ అన్నారు. కొండపల్లి పైడితల్లి నాయుడు మనవడుగా రైతు బిడ్డగా మీ అందరికీ సేవ చేసే అదృష్టాన్ని తెలుగుదేశం పార్టీ అందించిందన్నారు. అనునిత్యం ప్రజల కోసం తపిస్తుందని, అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తుందని, అన్ని వర్గాల వారికి మంచి చేయటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో చూపించిన అభిమానంతోనే తాను భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అయ్యానని.. ఇప్పుడు కూడా తనపై అదే అభిమానం చూపిస్తున్నందుకు ధన్యవాదాలు చెపుతున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి రహిత పాలనతో పాటు తిరుగులేని అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రు. 20 లక్షలతో రెండు రహదారుల నిర్మాణంతో పాటు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ అభివృద్ధి కోసం రు. 40 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ పేదోడు ఈ రోజు పట్టెడన్నం తింటున్నాడంటే మహానీయుడు ఎన్టీఆర్ పుణ్యమే అని.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు అందరూ ఎప్పుడు మనస్సుల్లోనే కొలుచుకునే శ్రీరాముడు, శివుడు, మహానీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలా చాటిచెప్పిన మహానీయుడి విగ్రహాన్ని మారుమూల గ్రామంలో నారాయణరావు గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. సొంత లాభం కొంత మానుకుని పొరుగు వారికి తోడుపడవోయ్ అన్న గురజాడ మాటే ఆదర్శంగా ఎన్టీఆర్ సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చి కోట్లాది మంది తెలుగు ప్రజల ఉన్నతికి పాటుపడ్డారని బంగార్రాజు కొనియాడారు. తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి మాట్లాడుతూ కూడు, గుడ్డ, గూడు నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగుజాతి, తెలుగువాడి గొప్పతనం ప్రపంచ నలుమూలలా తెలియజేసిన మహా వ్యక్తి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఈ రోజు ఈ గ్రామంలో ఆవిష్కరింపజేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా పేదలు, మహిళలకు అండగా ఉండేందుకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తున్నారని

ఊట్లపల్లిలో వైభవంగా బోనాల పండుగ.. అమ్మవారికి సారె సమర్పించిన గ్రామస్థులు

- పూలు, కూరగాయల అలంకరణతో ప్రత్యేక ఆకర్షణగా ముత్యాలమ్మ ఆలయం
- గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్న భక్తజనం





7టీవీ ఫోకస్ ప్రతినిధి,ఖమ్మం ।భద్రాద్రి జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, ఊట్లపల్లి గ్రామంలో శ్రీ శ్రీ మాతృ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని పూలు, కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారిని సుందరంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజలు,బోనాల సమర్పణతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా గ్రామస్థులు అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా సారె సమర్పించి, అనంతరం మహిళలకు సారెలను పంపిణీ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తుల జైజై ధ్వనులతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. గ్రామ పెద్దలు, భక్తులు మాట్లాడుతూ శ్రీ శ్రీ మాతృ ముత్యాలమ్మ తల్లిని గ్రామంలోని ప్రతి ఇంటి ఆడపడుచుగా భావించి మనస్ఫూర్తిగా సారీ సమర్పిస్తే అమ్మవారి అనుగ్రహంతో గ్రామమంతా పచ్చదనంతో కళకళలాడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగలో గ్రామస్థులు,మహిళలు,యువకులు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామ ఐక్యతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా ఈ బోనాల పండుగ ఘనంగా నిర్వహించబడింది.

భారతదేశ ఔనత్యాన్ని చాటి చెప్పే త్రివర్ణ పతాకం

- రూపకర్త పింగళి వెంకయ్య గారి జయంతి నిర్వహించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు





విజయనగరం, ఆగస్టు 2,

భారతదేశ ఔనత్యాన్ని త్రివర్ణ పతాకం చాటి చెప్పుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు పేర్కొన్నారు. విజయనగరంలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య గారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ముచ్చట కొలిపే మూడు రంగులతో భారతదేశ ప్రజలు గర్వించే విధంగా జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య గారు మన తెలుగు వాడు కావడం గర్వించదగిన విషయమని తెలిపారు. మన జాతీయ జెండా కేవలం జండా కాదని, అది భారతీయ ఆత్మగౌరవానికి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కోట్లాది మందిని ఏకతాటిపైకి తెచ్చిన ఘనత మువ్వన్నెల జెండాకి దక్కుతుందన్నారు. నేడు పింగళి వెంకయ్య గారి జయంతి సందర్భంగా మహనీయుడి త్యాగాన్ని, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. జాతిపిత గాంధీజీ గారి పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన, మన దేశానికి ఒక ప్రత్యేక జెండా ఉండాలని సూచించగా, అప్పట్లోనే దాదాపు 30 దేశాల జెండాలను పరిశోధించి, భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా త్రివర్ణ పతాకాన్ని రూపొందించారన్నారు. భారత జాతీయ పతాకంలోని ప్రతి రంగుకు ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన అర్థం ఉంటుందన్నారు. కాషాయ రంగు దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరుల శౌర్యానికి, త్యాగానికి ప్రతీక కాగా, తెలుపు రంగు దేశంలో విలసిల్లాల్సిన శాంతి, సత్యం, పవిత్రతలను సూచిస్తుందనీ, ఆకుపచ్చ రంగు దేశ సుభిక్షానికి, నమ్మకానికి, పచ్చని పంటలతో విలసిల్లే సమృద్ధికి నిదర్శనంగా గుర్తించే విధంగా, మధ్యలో ఉండే 24 ఆకుల అశోక చక్రం నిరంతర ప్రగతికి, ధర్మానికి చిహ్నంగా ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కొండపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ రహిత ఏపీ కోసం కృషి చేస్తున్నాం



అమరావతి, ఆగస్టు 2 : మత్తు రహిత సమాజమే లక్ష్యంగా నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనపై దేశవ్యాప్తంగా వంద వారాల కార్యక్రమాన్ని జాతీయ ఉద్యమంగా నిర్వహించాలని ప్రధాని పిలుపు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ జాతీయ ఉద్యమంలో అందరం భాగమవుదామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'డ్రగ్స్ వద్దు బ్రో' పేరుతో ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహించామని ప్రస్తావించారు. ఈగల్ అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమాజ భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం అలుపెరుగని కృషి చేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

గోదావరి పుష్కరాలకు ఎలక్ట్రిక్ బస్సులు - రాజమహేంద్రవరంలో చార్జింగ్ స్టేషన్ నిర్మాణం

రాజమహేంద్రవరం: వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్టీసీ రంగం సిద్ధం చేస్తోంది. రాజమహేంద్రవరం నగరానికి పలు ప్రాంతాల నుంచి ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు అవస రమైన ఛార్జింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రాష్ట్రవ్యా ప్తంగా 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు: కాలుష ్యానికి కళ్లెం వేయడమే లక్ష్యంగా ఏపీఎస్?ఆర్టీసీ ఇప్పటికే తిరుపతి, విశాఖలో ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కించింది. సెప్టెంబర్ నెలాఖరుకు రాష్ట్ర వ్యాప్తంగా 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమరావతి, విజయవాడ, గుంటూరుతో పాటు గోదావరి పుష్కరాలు జరిగే జిల్లాలకు బస్సుల కేటాయింపులో ప్రాధాన్యత ఇచ్చింది.తొలిదశలో 50 ఈవీ బస్సులు: రాజమహేంద్రవరం, కాకినాడకు తొలిదశలో 50 ఎలక్ట్రిక్ బస్సుల చొప్పున అధికారులు కేటాయించారు. అవి డిపోలకు



చేరగానే ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చే లా ఛార్జింగ్ సౌకర్యాలపై దృష్టి సారించారు. రాజమహేంద్రవరంలో చార్జింగ్ స్టేషన్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ లోగా ఈవీ బస్సులు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం స్త్రీ శక్తి పథకం అమలుతో వివిధ రూట్లలో బస్సులు కిటకిటలాడుతున్నాయి. కొత్త బస్సులు రాగానే అన్ని రూట్లలో ఈవీ బస్సులకు రైట్ రైట్ చెప్పనున్నారు."రాష్ట్రవ్యాప్తంగా కాలుష్య రహిత ప్రజా రవాణాను పెంపొందించడమే లక్ష్యంగా సెప్టెంబర్ నెలాఖరుకు 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చేందుకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నాం. తిరుపతి, విశాఖపట్నంలలో ఇప్పటికే లభించిన ఆదరణతో అమరావతి, విజయవాడ, గుంటూరుతో పాటు రాబోయే గోదావరి పుష్కరాల జిల్లాలకు ఈ బస్సుల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. తొలిదశలో భాగంగా రాజమహేంద్రవరం, కాకినాడ డిపోలకు 50 చొప్పున ఈవీ బస్సులు కేటా యించాం. ఇందుకు అనుగుణంగానే రాజమ హేంద్రవరంలో అధునాతన ఛార్జింగ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నాం" – వై.ఎస్.ఎన్ మూర్తి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కాలుష్యర హితంగా గోదావరి పుష్కరాలు: రాష్ట్రంలో గోదావరి పుష్కరాలను కుంభమేళాను తలపించేలా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. అందులో భాగంగా వచ్చే ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వినూత్న ఏర్పాట్లు చేస్తోంది.కుంభమేళా తరహాలో ఏర్పాట్లు: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ కుంభమేళాలో అనుసరించిన విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా గోదావరి నదిలో అత్యాధునిక, విలాసవంతమైన 'ఫ్లోటింగ్ బోట్ల'ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఉన్నత స్థాయి అధికారులు, సినీ ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ఇతర రంగాల్లోని నిపుణులు, దేశ విదేశీ ప్రతినిధులు ఈ ఫ్లోటింగ్ బోట్లను వినియోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించారు. దీనివల్ల ఘాట్ల వద్ద రద్దీ తగ్గి సామాన్య భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా పుణ్యస్నానాలు ఆచరించే వెసులుబాటు ని అధికారులు భావిస్తున్నారు.

ఏపీ ప్రభుత్వం-ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు

అమరావతి, ఆగస్టు 2ఏపీ ప్రభుత్వం, ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్యా, పరిశోధన, పారిశ్రామిక సంస్థల మధ్య క్లీన్ ఎనర్జీ, సమ్మిళిత విద్య, మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఇటీవల మంత్రి లోకేశ్ జరిపిన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా అక్కడి ప్రతినిధులను ఆహ్వానించి, రాష్ట్రంలో ఉన్న రాయితీలను వివరించిన ఫలితంగా ఈ చారిత్రాత్మక భాగస్వామ్యం సాధ్యమైంది. ఈ మేరకు ఇవాళ ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేశ్, ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఈ ఎంవోయూలపై ఇరుపక్షాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందాల్లో భాగంగా విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్, ఐఐటీ తిరుపతి, సిడ్నీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ సంయుక్తంగా ఐఐటీ తిరుపతిలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు



చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ పీవీ తయారీ, సోలార్ ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్యులర్ ఎకానమీ పరిశోధనలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యూఎన్?ఎస్?డబ్ల్యూ ప్రత్యేక విద్యా శిక్షణా కార్యక్రమాలను రూపొందిస్తుంది.మరోవైపు సమ్మిళిత విద్యను బలోపేతం చేసేందుకు యూఎన్?ఎస్?డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష కలిసి ఆటిజం, న్యూరోడైవర్స్ విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుల సామర్థ్య పెంపునకు మరో ఒప్పందం చేసుకున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో ఉచితంగా సాంకేతిక ఆధారిత వర్చువల్ కౌన్సెలింగ్ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నాయి.అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, వృత్తి విద్యా సర్టిఫికేషన్ కోసం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్?ల మధ్య నాలుగో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందాలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, పెట్టుబడులకు గల విస్తృత అవకాశాలను ఆస్ట్రేలియా బృందానికి వివరించారు. అనంతరం జూలియన్ హిల్?ను సీఎం శాలువాతో సత్కరించి, ఏపీ బ్రాండ్ అయిన అరకు కాఫీని, ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు.

గాదె సాయికృష్ణ కేసులో వేగం పెంచిన సిట్.. మరో నిందితుడి కోసం ముమ్మర గాలింపు

విజయవాడ, ఆగస్టు 2 : గాదె సాయికృష్ణ కేసులో సిట్ అధికారులు వేగం పెంచారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుడు సురేశ్ ఆచూకీ తెలిపాలంటూ ఆయా గుర్తులతో ఓ ప్రకటన విడుదల చేశారు. పేరు: గులివిందల సురేశ్ , తండ్రి పేరు: ఆదినారాయణ, చిరునామా: సత్యనారాయణపురం, విజయవాడ, వయస్సు: 40 సంవత్సరాలు, ఎత్తు: సుమారు 5 అడుగులు 8 అంగుళాలు అని ఈ ప్రకటనలో తెలిపారు. సాయికృష్ణ కేసు నమోదైనప్పటి నుంచి నిందితుడు ఉద్దేశపూర్వకంగా పరారీలో ఉంటూ పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకుంటున్నారని సిట్ అధికారులు తెలిపారు. అతడిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించి విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.నిందితుడి ప్రస్తుత ఆచూకీ, సంచార ప్రాంతాలు లేదా అతడు తలదాచుకున్న ప్రదేశానికి సంబంధించి ఏదైనా విశ్వాసనీయ సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలపాలని విజ్ఞప్తి చేశారు.



చిన్న సమాచారం కూడా నిందితుడిని అరెస్టు చేయడంలో కీలకంగా మారవచ్చని అభిప్రాయపడ్డారు. పరారీలో ఉన్న నిందితుడికి తెలిసి ఆశ్రయం కల్పించడం, దాచిపెట్టడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అలాంటి వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు తమకు తెలిసిన సమాచారాన్ని సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసుల అత్యవసర సేవల నంబర్లు 100/112కు వెంటనే తెలపాలని సూచించారు. అతని సమాచారం అందించే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయని సిట్ అధికారులు పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి

నెల్లూరు, ఆగస్టు 2 : సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. (ఆదివారం) నెల్లూరు జిల్లాలోని జగదీశ్‌నగర్‌లో మహా రుద్రాభిషేకం, చండీ హోమం, లలితా సహస్రనామ పారాయ ణం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మహా రుద్రాభిషేకం, చండీ హోమం, లలితా సహస్రనామ పారాయణంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మహా యాగాన్ని వరుసగా 18వ సంవత్సరం నిర్వహించడం అభినందనీయమని మంత్రి తెలిపారు. 1108 మంది మహిళలు ఏకకాలం లో లలితా సహస్రనామ పారాయణం చేయడం అరుదైన ఆధ్యాత్మిక ఘట్టమని వెల్లడించారు. సంతానం, వ్యాపారాభివృద్ధి, కుటుంబ సౌఖ్యం, లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ యాగం సమాజంలో సానుకూల శక్తిని



పెంపొందిస్తుందని వివరించారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం ప్రపంచానికి ఆదర్శమని ఉద్ఘాటించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఆధ్యాత్మిక విలువలు, నైతికతను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. భక్తి ఉన్న చోట శాంతి ఉంటుందని తెలిపారు. ధర్మం ఉన్న చోట అభివృద్ధి ఉంటుందని వెల్లడించారు. ఈ రెండు కలిసినప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. రైతులు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పరమేశ్వరుడిని, అమ్మవారిని ప్రార్థిస్తున్నానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

'ఇంత అద్భుతాన్ని ఊహించలేదు - ఇక తిరుగుండదు'

అమరావతి, ఆగస్టు 2 కొలువుల కలలకు రెక్కలొచ్చాయని యువకులు, భావితరాల భవిష్యత్‌కు బోర్డింగ్ పాస్ దొరికినట్టేనని తల్లిదండ్రులు, డెవలప్‌మెంట్ హైవే నుంచి రన్‌వే ఎక్కిందని వ్యాపారులు, పంట ఉత్పత్తులు దేశవిదేశాలకు నేరుగా ఎగుమతి చేయొచ్చని కర్షకులు ఇలా ఒకరేంటి? భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి వచ్చిన అన్ని వర్గాల్లో కొత్త ఆశలు రెక్కలు తొడిగాయి. భోగాపురం ఇక వైభోగాపురమేననే విశ్వాసం అందరిలోనూ కనిపించింది. భోగా పురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారం భోత్సవంతో ఉత్తరాంధ్ర వాసుల ఆశలు చిగురించాయి. భోగాపురం వైభోగం కళ్లారా చూడాల్సిందేనంటూ విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల నుంచి తండోపతండాలుగా తరలివచ్చారు. సభా ప్రాంగణంలోకి రెండు లక్షల మంది వరకూ రాగా మరో లక్ష మందికి పైగా ప్రజలు బయట వాహనాల్లో, రోడ్లమీద, బస్సులపైన నిలుచుని కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ సహా సభలో ప్రసంగించిన నేతలంతా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇచ్చిన భరోసాపై పూర్తి విశ్వాసంతో తిరిగి ఇళ్లకు వెళ్లారు. యువకులు, వారి తల్లిదం.భూములిచ్చిన రైతులైతే



ఉబ్బితబ్బిబ్బయ్యారు. వారికి వీవీఐపీ గ్యాలరీలో ప్రత్యేక స్థానం కల్పించడం విశేషంగా నిలిచింది. నాడు అనుమానంగా భూములిచ్చామని, ఇంత అద్భుతాన్ని ఊహించలేదని రైతులు ఆశ్చర్యపోయారు. ఉత్తరాంధ్ర వెనుకబాటు ముద్రను చెరిపేసేలా విమానాశ్రయం నిర్మించారని ప్రజలు ప్రశంసించారు. గుంటూరు జిల్లాకు చెందిన ఓ రైతు భోగాపురం ఎయిర్‌పోర్ట్ చూసి ఇక ఈ ప్రాంతానికి తిరుగుండదని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో కూటమి ప్రభుత్వం పాస్ అయిందని ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల ఆనందోత్సాహాల మధ్య భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయింది.మంత్రులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ : అయితే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం విజయవంతంగా జరగడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవం అత్యంత వైభోగంగా జరిగిందని చంద్రబాబు అన్నారు. గిరి బిడ్డలు థింసాతో పలికిన స్వాగతం నుంచి సభ వరకు ఆటంకం లేకుండా అన్నీ అద్భుతంగా నిర్వహించామన్నారు. సభను విజయవంతం చేయడంలో మంత్రులు, అధికారులు ఎంతో కృషి చేశారని సీఎం అభినందించారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన మంత్రులు, అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎందుకో? పోస్ట్? ప్రారంభోత్సవానికి ఉత్తరాంధ్ర ప్రజల నుంచి వచ్చిన స్పందన తాను ఎప్పటికీ మరిచిపోలేనని సీఎం అన్నారు. ఒక మంచి పని చేస్తే ప్రజా ఇబ్బందులు లేకుండా పని చేశారని అధికారులను అభినందించారు. "గతంలో విశాఖపట్నం విమానాశ్రయానికి వెళ్లడానికి 4 గంటల సమయం పట్టేది. కానీ ఇప్పుడు మాత్రమే. పెద్ద పెద్ద నగరాలు అభివృద్ధి చెందడానికి కారణం అంతర్జాతీయ విమానాశ్రయాలే. కాబట్టి ఈ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందనుకుంటున్నాం.

విశాఖలో తొలి 'సెమీకండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్'

విశాఖపట్నం జిల్లా: ఆంధ్రప్రదేశ్ సాంకేతిక రంగంలో మరో కీలక మైలు రాయి సమోదైంది. రాష్ట్రంలో తొలి సెమీకండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్‌కు విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడలో శనివారం భూమిపూజ జరిగింది. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎస్ఐపీ) సంస్థ, దక్షిణ కొరియాకు చెందిన ఏపీఏసీటీ కో-లిమిటెడ్ భాగస్వామ్యంతో ఈ అత్యాధునిక యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేదికపై నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.రూ.2,387 కోట్ల పెట్టుబడితో భారీ ప్రాజెక్టు : రూ.2,387 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మాణం చేపట్టనున్న ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500 మందికిపైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సెమీకండక్టర్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశవ్యాప్తంగా ప్రముఖ పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రాజెక్టు కీలక అడుగుగా ప్రభుత్వం భావిస్తోంది.ఈ సందర్భంగా



ఏఎస్ఐపీ ఎండీ, సీఈవో వెంకటసింహాద్రి మాట్లాడుతూ, భారత ప్రభుత్వ ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) ఆమోదం పొందిన దక్షిణ భారతదేశపు తొలి ఔట్‌సోర్స్డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓఎస్ఏటీ) కేంద్రం ఇదేనని తెలిపారు. దక్షిణ కొరియాకు చెందిన ఏపీఏసీటీ కో-లిమిటెడ్‌తో సాంకేతిక భాగస్వామ్యం కుదుర్చుకున్నామని, కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ యూనిట్ ద్వారా అత్యాధునిక చిప్ ప్యాకేజింగ్, టెస్టింగ్ సాంకేతికత దేశీయంగా అందుబాటులోకి రావడంతో పాటు దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. చిప్‌ల ప్యాకేజింగ్, టెస్టింగ్‌కు భారీ డిమాండ్ : ఏపీఏసీటీ కో-లిమిటెడ్ సీఈవో ఎస్‌డీ లీ మాట్లాడుతూ, సెమీకండక్టర్ రంగంలో భారత్, దక్షిణ కొరియా భాగస్వామ్యానికి ఇది కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. కృత్రిమ మేధ (ఏఐ), డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్ పరికరాల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో చిప్‌ల ప్యాకేజింగ్, టెస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ ఏర్పడిందన్నారు. సెమీకండక్టర్ తయారీలో కొరియాకు ఉన్న అనుభవం, భారతదేశానికి ఉన్న ప్రతిభ, విశాలమైన మార్కెట్ కలిసి ప్రపంచ స్థాయి ఫలితాలను అందిస్తాయని అన్నారు.ఇండియా సెమీకండక్టర్ మిషన్ సీఈఓ అమితేష్ సిన్హా మాట్లాడుతూ, అంతర్జాతీయ సాంకేతిక భాగస్వామ్యానికి ఈ ప్రాజెక్టు ఉత్తమ ఉదాహరణ అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ చొరవతో అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు వేగంగా అందుబాటులోకి రావడం వల్లే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని తెలిపారు.సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు : ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ, రానున్న రెండు దశాబ్దాలు హార్డ్‌వేర్, సెమీకండక్టర్లు, చిప్ తయారీ రంగానివేనని పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రపంచ స్థాయి డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోందని, దీంతో సర్వర్ల తయారీ, మెమరీ చిప్‌లు, లాజిక్ చిప్‌లు, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ రంగాల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర యువతకు అత్యాధునిక సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ దేశ సెమీకండక్టర్ మ్యాప్‌లో కీలక స్థానాన్ని దక్కించుకోనుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

పొగాకు రైతులకు భారీ సహాయ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఢిల్లీ, ఆగస్టు 2 : పొగాకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ సహాయ ప్యాకేజీ ప్రకటించాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్స్పష్టం చేశారు. ప్రతి రైతుకు రూ.50 వేల వడ్డీలేని రుణాలను రెండేళ్లలో చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. సుమారు 45 వేల మంది రైతులకు కేంద్ర రుణ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని పొగాకు రైతులకు రూ.250 కోట్ల కేంద్ర రుణ సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు.కిలోకు రూ.10ల ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహకం..లో, ఆఫ్ స్టైల్ రకాల పొగాకుకు కిలోకు రూ.10ల ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బ్రైట్ రకానికి – – రూ.230, మీడియం రకానికి – రూ.190, లో రకానికి – రూ.110, ఆఫ్ స్టైల్ రకానికి – రూ.130 కనీస కొనుగోలు ధరకు ఎగుమతిదారులు అంగీకారం తెలిపారని వెల్లడించారు. రైతుల ఖాతాల్లో నేరుగా రాష్ట్ర ప్రోత్సాహక నగదు జమ అవుతుందని తెలిపారు. రేపటి నుంచే ఈ సహాయ ప్యాకేజీ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. గత ఏడాది రూ.146 కోట్లతో బ్లాక్ బర్లీ రకం పొగాకును కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు.



వైభవోపేతంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

సికింద్రాబాద్:సికింద్రాబాద్‌లో లష్కర్ బోనాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సీఎంకు నిర్వాహకులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. సీఎంతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు ఉన్నారు. కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు.అమ్మవారికి బంగారు బోనం సమర్పించిన పొన్నం : అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, బంగారు బోనం సమర్పించారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడాలని వేడుకున్నట్లు వివరించారు. భక్తులకు మహంకాళి అమ్మవారు దేదీప్యమానంగా దర్శనం ఇస్తున్నారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు : తెల్లవారుజాము



నుంచే అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించేందుకు ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆరు క్యూలైన్లను ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నారు. బోనంతో వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో 2,500 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశారు. 500 మంది ప్రత్యేక వాలంటీర్లు సేవలం దిస్తున్నారు. బోనాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ సజ్జనర్ : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి పట్టు వస్త్రాలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందన్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో సాగుతున్నాయని ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత తెలిపారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగియగా, ప్రస్తుతం ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజా అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు.

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం

నల్లగొండ, ఆగస్టు 2 : ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. (ఆదివారం) నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా



మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు.కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ మీసేవ



హైదరాబాద్: ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆన్‌లైన్‌లో ఒకే వేదిక మీద అందిస్తోన్న రాష్ట్ర మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. దీనిద్వారా శుక్ర వారం ఒక్కరోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒక్కరోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అంతరాయాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌గా రాష్ట్ర మీసేవ నిలిచిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మీసేవ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను మరింతగా అభివృద్ధి చేయడం, సేవలను విస్తృత పరచడం, ఆమేరకు ప్రజల వినియోగాన్ని ప్రోత్సహించడంలో ప్రజాప్రభుత్వం చొరవ చూపిస్తోందని, దాంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయన్నారు.

హైదరాబాద్ సైబర్ క్రైం డీసీపీ అనూహ్య బదిలీ - మెటా ఇండియా అధిపతిపై కేసు పెట్టడమే కారణం!

హైదరాబాద్: సైబర్ క్రైం డీసీపీ అరవింద్? బాబును తెలంగాణ ప్రభుత్వం అనూహ్యంగా ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ మేరకు ఆయనను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా మెటా ఇండియా హెడ్‌పై హైదరాబాద్ సైబర్ క్రైం పీఎస్‌లో కేసు నమోదైన నేపథ్యంలో డీసీపీ ఆకస్మిక బదిలీ విషయం చర్చనీయాంశంగా మారింది.అసలేం జరిగిందంటే? : నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు జరిపిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సంబంధించి పలు నకిలీ వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం అయ్యాయి. వీటిని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఖండిస్తూనే వచ్చింది. ఈ క్రమంలోనే మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో ప్రధానిపై ఏఐ జనరేటెడ్ వీడియోలు, అభ్యంతరకర కంటెంట్



ప్రసారమవుతోందని హైదరాబాద్ నగరానికి చెందిన ఇద్దరు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆయా పోస్టులు విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, తప్పుడు ప్రచారం వ్యాప్తి చేసేలా, శత్రుత్వం పెంచేలా దేశ భద్రతకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయంటూ బీజేపీ సోషల్ మీడియా విభాగం నాయకులు గత నెల 29వ తేదీన నగర సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోషల్? మీడియాలో పోస్టులు ప్రచారం చేసిన వారితో పాటు మెటా ఇండియా హెడ్‌పై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో కోరారు. ఈ మేరకు సైబర్ క్రైం పోలీసులు 66-సీ, 67 ఐటీఏ-2000-2008, 353(2), 336(4) భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో పలు సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే డీసీపీ అరవింద్? బాబును అనూహ్యంగా బాధ్యతల నుంచి తప్పించారనే విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.మెటాకు కేంద్ర ప్రభుత్వం సమన్లు : ఇటీవల విద్యార్థి నిరసనలను ఉద్దేశించి ప్రధాని మోదీ పోస్టు చేసిన సెల్ఫీ వీడియోను మోటా కొద్దిసేపు తొలగించడం వివాదాస్పదమైన సంగతి విధితమే. దీనిపై స్పందించిన సోషల్ మీడియా సంస్థ క్షమాపణలు తెలియజేసింది. టెక్నికల్ సమస్య కారణంగానే అలా జరిగిందని వివరించింది. అయితే మెటా వివరణతో సంతృప్తి చెందని కేంద్ర ప్రభుత్వం ఆ సంస్థకు సమన్లు జారీ చేసింది. ఈ వారం మెటా ప్రతినిధులు కేంద్ర ఐటీ శాఖ అధికారులతో సమావేశమయ్యే అవకాశం ఉంది.

కాళేశ్వరం బ్యారేజీల భూగర్భంలో సమస్యలు

హైదరాబాద్ :కాళేశ్వరం బ్యారేజీల్లో కొన్ని వెంట్స్ కింద భూగర్భంలో పలు సమస్యలున్నట్లు తేలింది. నీరెళ్లే మార్గాన్ని వెంట్స్ అంటారు. కొన్నిచోట్ల కేవిటీస్ ఉంది. ఖాళీ ప్రదేశం ఉండి అందులో నీరు నిండటాన్నే కేవిటీస్ అంటారు. పెద్ద బోల్టర్లు, వెథర్ రాక్స్‌తో పాటు రాక్స్ దిగువన పూడిక వంటి సమస్యలున్నట్లు గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్(జీపీఆర్) పరీక్షలో తేలింది. అత్యధికంగా మేడిగడ్డ బ్యారేజీలో 7 వెంట్స్ దిగువన అనామలీస్ ఉన్నట్లు తేలింది. సుందిళ్లలో మూడు, అన్నారంలో ఒక వెంట్ కింద అనామలీస్ ఉన్నట్లు గుర్తించారు.మేడిగడ్డ ఏడో బ్లాక్? దిగువనే ఎక్కువ సమస్య : మిగిలిన వాటిలో చిన్న చిన్న సమస్యలుండగా, మూడు బ్యారేజీల్లో ఎలాంటి అనామలీస్ లేనివి 11 వెంట్స్ ఉన్నట్లు నివేదిక పేర్కొంది. అత్యధికంగా మేడిగడ్డలోని ఏడో బ్లాక్ దిగువన ఎక్కువ సమస్య ఉన్నట్లు ఈ పరీక్ష ద్వారా గుర్తించామని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు పుణెలోని కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ (సీడబ్ల్యూపీఆర్?ఎస్) డైరెక్టర్ సెల్వాలన్ రెండ్రోజుల కిందట నీటి పారుదల శాఖకు నివేదిక పంపారు. బ్యారేజీ దిగువన భూ గర్భంలో పరిస్థితి ఎలా ఉంది? నీపేజీ మార్గాలేమైనా ఉన్నాయా? గుంతలు లేదా



ఫారిన్ బాడీస్ ఏమైనా ఉన్నాయా అన్నది తెలుసుకోవడానికి జీపీఆర్ పరీక్ష నిర్వహించారు. బ్యారేజీ దిగువన 30 మీటర్ల లోతు వరకు ఈ పరీక్ష ద్వారా అధ్యయనం జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.217 వెంట్స్?లో జీపీఆర్? పరీక్షలు పూర్తి : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో మొత్తం 225 వెంట్స్ ఉన్నాయి. ఇందులో 217 వెంట్స్ వద్ద జీపీఆర్ పరీక్షలు జరిగాయి. మేడిగడ్డలో ఎనిమిదో బ్లాక్‌లోని ఏడో వెంట్ ఎగువ భాగంలో, ఐదో బ్లాక్ 35వ వెంట్ వద్ద సమస్య ఉంది. ఏడో బ్లాక్‌లో 17, 18, 19, 20, 21 వెంట్ల వద్ద సమస్యలున్నట్లు జీపీఆర్? పరీక్ష ద్వారా తేలింది. అన్నారంలో బ్లాక్ ఐదులోని 47 ఎగువ భాగంలో, సుందిళ్లలో బ్లాక్ రెండులోని 25, బ్లాక్ మూడులోని 31, బ్లాక్ ఐదులోని 53 గుర్తించినట్లు వెల్లడించింది.మేడిగడ్డలో రాఫ్ట్? కింద శూన్య ప్రాంతం : పరీక్ష చేసిన ప్రతి వెంట్ వద్ద ఎన్ని చోట్ల, ఎంత లోతులో అనామలీస్ ఉన్నాయో గుర్తించింది. మేడిగడ్డలో దిగువన జోన్ల వారీగా ఎక్కడ ఎంత లోతు అనామలీస్ ఉన్నది, ఆ ప్రాంతంలో నీరుండటంతో పాటు ఇసుక జారడం వల్ల సమస్య వచ్చిందని కూడా పేర్కొన్నట్లు తెలిసింది. ఆరు వెంట్ల వద్ద పది అనామలీస్ జోన్లు ఉన్నట్లు పేర్కొంది. దీని వల్ల రాఫ్ట్ కింద శూన్య ప్రాంతం ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఇలాంటి ప్రాంతాలు నీపేజీ, పైపింగ్ ఏర్పడటానికి అనుకూలంగా ఉంటాయని పేర్కొంది.'ఈ పరీక్షతో నిర్మాణ లోపాలు నిర్ధారించలేం' : భూగర్భంలో పరిస్థితిని అంచనావేయడానికి మాత్రమే జీపీఆర్ పరీక్ష ఉపయోగపడుతుందని సీడబ్ల్యూపీఆర్?ఎస్ తెలిపింది. స్ట్రక్చర్‌లో లోపాలున్నాయన్నది ఈ పరీక్ష ద్వారా నిర్ధారించలేమని పునరావాస పనులు చేపట్టే ముందు అవసరమైన ఇంజినీరింగ్ టెస్టులు చేయాలని సూచించింది. బోర్‌హోల్ అండ్ కోర్ డ్రిల్లింగ్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టోమోగ్రఫీ (ఈఆర్?టీ) తదితర పరీక్షలు చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఈ పరీక్షలు కూడా ఇప్పటికే పూర్తయినందున ఫలితాల్లో స్ట్రక్చర్ పరిస్థితి తెలుస్తుందని సంబంధిత ఇంజినీర్లు తెలి పారు. ముందుగా భూగర్భ అన్వేషణ పరీక్షలు చేయకపోవడం వల్ల వీటిని గుర్తించ లేకపోయినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఖమ్మం : అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా విమర్శిం చారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు వేణును ఆస్పత్రిలో పరామర్శించిన ఆయన, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువకుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం మీడియాతో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్ లేక నిరుద్యోగులంతా నిరుత్సాహంతో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి ఉంది. నోటిఫికేషన్లు వేయడం లేదని నిరుత్సాహంతో, ఫ్రస్టేషన్‌తో ఉన్న యువత ఒత్తిడిలో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూ వాళ్ల ప్రాణాల మీదికి



తెచ్చుకుంటున్నారన్నారు. నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమా డుతోందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు

సికింద్రాబాద్:ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకల్లో మాజీ మంత్రి, నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తలసానికి స్వాగతం పలికారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఓం జెండాను ఆవిష్కరి ంచారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పుష్కలంగా వర్షాలు కురవాలని పంటలు పాడిపంట చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. తెలంగాణ



సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు అని పేర్కొన్నారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని చెప్పారు.సమైక్య రాష్ట్రంలో బోనాల పండును పట్టించుకోలేదని తలసాని గుర్తుచేశారు. బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని డిమాండ్ ఉన్నప్పటికీ చేయలేదని తెలి పారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పం డుగగా ప్రకటించి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

ఉత్తర తెలంగాణలో అతివృష్టి, దక్షిణాన అనావృష్టి!

హైదరాబాద్ :జులై నెల నాలుగో వారంలో అనూహ్యంగా ఏర్పడిన వాయుగుండం రాష్ట్ర వర్షపాత అంచ నాలను తలకిందులు చేసింది. సుమారు 44 శాతానికి పైగా వర్షపాత లోటు ఉండొచ్చని వాతావరణ విశ్లేషకులు భావించగా, చివరికి దాదాపు సాధారణ పరిస్థితి (-1శాతం)కి చేరింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు అన్నదాతల ఆశలకు ఊపిరి పోయగా, దక్షిణ జిల్లాల్లో మాత్రం ఇంకా లోటు తీవ్రత కొనసాగుతోంది.జూన్, జులై నెలల్లో -5 శాతం లోటు : నైరుతి రుతుపవనాల్లో జూన్?, జులై నెలలు కలిపి తెలంగాణ రాష్ట్రంలో -5 శాతం నగటు లోటు నమోదైంది. ఈ 2 నెలల్లోనే 357.7 మిల్లీమీ టర్ల వర్షం కురవాల్సి ఉన్నప్పటికీ, 339.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రానికి ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ఆగమనం ఆలస్యమైంది. వర్షానికి, వర్షానికి మధ్య తీవ్ర అంతరం ఏర్పడిన కారణంగా జూన్‌లో 12 శాతం లోటు నమోదవ్వగా, జులైలోనూ భారీగా వర్షపాత లోటు ఏర్పడుతుందని మొదట్లో అంచనా వేశారు.



అనుకోకుండా ఒడిశా-బంగాల్ తీర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుం డం ఛత్తీస్‌గఢ్‌పై నుంచి ప్రయాణించడం, దానికి అనుబంధంగా ద్రోణి ఏర్పడటంతో ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడింది.అధిక వర్షపాతం ఉన్న జిల్లాలు : 24వ తేదీ తరువాత ఉత్తర భాగంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. మంచిర్యాల జిల్లాలో 26 శాతం అధికంగా, జగిత్యాల 23, కామారెడ్డి 21, పెద్దపల్లి 21, మెదక్ 17, రంగారెడ్డి 17, ఆసిఫాబాద్ 15, ములుగు 7, నిర్మల్ జిల్లాలో 6 శాతం అధికంగా వర్షపాతాలు నమోదయ్యాయి. లోటు వర్షపాతం ఉన్న జిల్లాలు : హనుమకొండ -45 శాతం, జనగామ -44, వరంగల్ - 37, సూర్యాపేట - 36, ఖమ్మం - 36, యాదాద్రి - 34, వనపర్తి - 30, గద్వాల జిల్లాలో - 29 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది. జూన్? 1వ తేదీ నుంచి జులై 31 వరకు 61 రోజులకు (రెండు నెలలకు) గానూ ఇప్పటికి 33 రోజులే వర్షం పడింది. మొత్తం 621 మండలాలకు 253 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. 119 మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. 235 మండలాల్లో లోటు, మరో 14 మండలాల్లో అధిక లోటు ఉందని అధికారులు చెబుతున్నారు.విస్తరిస్తున్న పంటల సాగు : రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలతో పంటల సాగు విస్తరించింది. మొత్తం 1,32,38,446 ఎకరాలకు గానూ 85,38,203 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. పత్తి పంట సాగు మొత్తం విస్తీర్ణంలో 98 శాతానికి పెరిగింది. వరి పంట 22.86 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వర్షాలతో మొలకెత్తే దశలో ఉన్న వత్తి నిలదొక్కుకుంది.చెరువులు, కుంటల్లోకి చేరిన వరద నీటితో పత్తి పంటకు మరో 2 నెలల వరకు ఎలాంటి సమస్య లేదని అధికారులు వివరిస్తున్నారు. మరోవైపు రైతులు వరి నాట్లు వేస్తున్నారు. వరి స్వల్పకాలిక రకాలు వేస్తేనే ఫలితం ఉంటుందని, పప్పు ధాన్యాలు, నూనె గింజల పంటలు సైతం పండేందుకు వీలుందని అధికారులు చెబుతున్నారు. గతేడాది ఇదే సమయానికి 89,16,058 ఎకరాల్లో పంటలు వేయగా, ఈ ఏడాది 3,77,833 లక్షల ఎకరాలు తక్కువగా ఉంది. అదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో లోటు వర్షపాతం ఉంది.

Edited,Printed,Published and Owend by Mare Chinababu ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001.
Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana.